VISAKHAPATNAM PORT AUTHORITY
An ISO 9001, ISO 14001, ISO 45001 Certified & ISPS Compliant Port

VPA organised Blood Donation Camp on 14-06-2023 at Golden Jubilee Hospital on the occasion of celebration of World Blood donor day as a activity under Raktadaan Amruth Mahosthav under Azadi ka Amruth Mahostav. All the employees / Officers of VPA and citizens have taken part in the mega camp. On this occasion Sri Dr. Madhaiyaan Angamuthu, IAS, Chairperson of VPA addressed the Donors and appreciated them for saving a life. Shri. Durgesh Kumar Dubey, IRTS, Dy. Chairperson, VPA inaugurated the camp.

విజయభాను

VIJAYABHANU DAILY • VISAKHAPATNAM

# పోర్టు గోల్డెన్ జూబ్లీ ఆసుపత్రిలో ఘనంగా ప్రపంచ రక్త దాతల దినోత్సవం

## రక్తదాతలను ఘనంగా సత్కరించిన పోర్టు అధికారులు



అక్కయ్యపాలెం (విజయభాను న్యూస్) : ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా విశాఖపట్నం పోర్టు అథారిటీ ఆధ్వర్యంలో గోల్డెన్ జూబ్లీ ఆసుపత్రిలో రక్తదానం కార్యక్రమాన్ని నిర్వించారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ లో భాగంగా రక్తదాత్ అమృత్ మహోత్సవ్ పేరుతో ఈ కార్యక్రమాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. పోర్టు డిప్యూటీ చైర్మన్ దుర్గేష్ కుమార్ దూబె ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తరచుగా రక్తదానం చేసే దాతలను గుర్తించి వారిని పోర్టు అధికారులు ఘనంగా సత్కరించారు.

పోర్టులోని అన్ని విభాగాలలో రక్తదానంపై ప్రమాణం చేశారు. పోర్టు ఆసుపత్రిలో 35 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పోర్టు డిప్యూటీ చైర్మన్ మాట్లాడుతూ రక్తదానం యొక్క ఆవశ్యకతను వివరించారు. అంతే కాక స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన వాలంటీర్లను ఆయన అభినందించారు. రక్తదానం చేయడం వల్ల అది అత్యవరసరంగా అవసరమైన రోగులకు ఎంతో ఉపయోగపడుతుందని డిప్యూటీ చైర్మన్ అన్నారు. ఈ సందర్భంగా రక్తదాతలకు ఆయన ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పోర్టు చీఫ్ మెడికల్ అధికారి డా ఉషా దేవి, విభాగాధిపతులు, సీఐఎస్ఎఫ్ కామాండెంట్, గోల్డెన్ జూబ్లీ ఆసుపత్రి సిబ్బంది, ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్లాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర

# రక్తదానంతో ప్రాణదానం



విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా విశాఖపట్నం పోర్టు అథారిటీ ఆధ్వర్యంలో గోల్డెన్ జూబ్లీ ఆసుపత్రిలో రక్తదానం కార్యక్రమాన్ని నిర్వించారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ లో భాగంగా రక్తదాత్ అమృత్ మహోత్సవ్ పేరుతో ఈ కార్యక్రమాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. పోర్టు డిప్యూటీ చైర్మన్ దుర్గేష్ కుమార్ దూబె ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తరచుగా రక్తదానం చేసే దాతలను గుర్తించి వారిని పోర్టు అధికారులు ఘనంగా సత్కరించారు.

పోర్టులోని అన్ని విభాగాలలో రక్తదానంపై ప్రమాణం చేశారు. పోర్టు ఆసుపత్రిలో 35 యూనిట్ల రక్తాన్ని సేకరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పోర్టు డిప్యూటీ చైర్మన్ మాట్లాడుతూ రక్తదానం యొక్క ఆవశ్యకతను వివరించారు. అంతే కాక స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన వాలంటీర్లను ఆయన అభినందించారు. రక్తదానం చేయడం వల్ల అది అత్యవసరంగా అవసరమైన రోగులకు ఎంతో ఉపయోగపడుతుందని డిప్యూటీ చైర్మన్ అన్నారు. ఈ సందర్భంగా రక్తదాతలకు ఆయన ప్రశంశా పత్రాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో పోర్టు చీఫ్ మెడికల్ అధికారి డా ఉషా దేవి, విభాగాధిపతులు, సీఐఎస్ఎఫ్ కామాండెంట్, గోల్డేన్ జూబ్లీ ఆసుపత్రి సిబ్బంది, ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్లాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

కూర్మన్నపాలెం: నాడు 32 మంది ప్రాణత్యాగంతో ఏర్పడిన విశాఖ ఉక్కు కర్మాగారాన్ని, నేడు రక్తదానంతో ప్లాంట్ ను పరిరక్షించుకోవాలనే మహోన్నత ఆశయంతో స్టీల్ ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) తలపెట్టిన రక్తదానం అవిశ్రాంతంగా గడచిన ఆరు సంవత్సరాలుగా జరగడం అనేది గొప్ప విషయమని ప్రముఖ వైద్యులు డాక్టర్ కె రామ్మూర్తి అన్నారు. స్టీల్ ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఉక్కునగరం లోని సి డబ్ల్యూ సి -1 వద్ద ఉదయం 7 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహించారు. దీనిలో రెడ్ క్రాస్, లైఫ్ షేర్, లైన్స్ క్లబ్ రక్త నిధి సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన స్టీల్ ప్లాంట్ సిఎండి అతుల్ భట్ మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా ముగ్గురు ప్రాణాలు కాపాడగలుగుతామని ఆయన వివరించారు. స్టీల్ ప్లాంట్ సి ఐ ఎస్ ఎఫ్ కమాండెంట్ అక్తర్ మహమ్మద్ అనీఫ్, గుర్తింపు యూనియన్ అధ్యక్షులు కె ఎస్ ఎన్ రావు, జె రామకృష్ణ, వైయస్సార్ టీ యు సి అధ్యక్షులు వై మస్తానప్ప, డివిఆర్ యూనియన్ అధ్యక్షులు డివి రమణారెడ్డి ఈ రక్తదాన శిబిరాన్ని సందర్శించి రక్తదాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర ఉపాధ్యక్షులు ఎస్ రామారావు, స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె అయోధ్యరామ్, అధ్యక్షులు వైటిదాస్, ప్రధాన కార్యదర్శి యు రామస్వామి, స్టీల్ సిఐటియు నాయకులు బి అప్పారావు, కె గంగాధర్, యు వెంకటేశ్వర్లు, టీ వి కె రాజు, నీలకంఠం, కృష్ణమూర్తి, మరిడయ్య, పుల్లారావు తదితరులతో పాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు పర్యవేక్షణలో అధిక సంఖ్యలో రక్తదాతలు పాల్గొన్నారు.



చోడవరం : చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఎన్.ఎస్.ఎస్., రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ రక్త దాతల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామచంద్రరావు మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ దిశ, నిర్దేశం మేరకు ఆరోగ్యంగా వున్న ప్రతీ ఒక్కరూ ప్లాస్మా, రక్తం దానం చేసి మరొకరికి ప్రాణ దాతలు కావలసింది గా కోరారు. ఇటువంటి కార్యక్రమం దేశానికి, భావి తరాలకు గుర్తించబడే విధంగా విద్యార్థులు, యువత ఆదర్శంగా నిలవాలన్నారు. స్థానిక సాయి లాబ్స్ ఆధ్వర్యంలో జాతీయ సేవా శిబిరం 1,2,3 సహకారంతో విద్యార్థులందరికీ రక్త గ్రూప్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.కిరణ్ కుమార్, ఎన్ ఎస్.ఎస్. పి.ఓ.లు బి.లక్ష్మి, పి.పిచ్చమ్మ డి.మాల్యాద్రి, అకడమిక్ కో ఆర్డినేటర్ ఎస్. సత్యనారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

